TIMES OF VARTHA (11-12-23)f_times of varha main (13-2).qxd 12/11/2023 5:29 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 11 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 158 | పేజీలు 07 | వెల : 6/-




### కేసీఆర్ త్వరగా

## కోలుకోవాలి

**ప్రభుత్వానికి ఆయన సూచనలు అవసరం : సీఎం రేవంత్‌రెడ్డి**

**ఆస్పత్రికి వెళ్ళి పరామర్శించిన ముఖ్యమంత్రి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కే చంద్ర శేఖరరావును ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రి కే తారకరామారావును అడిగి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. కేసీఆర్ భార్య శోభకు ధైర్యం చెప్పారు. ఈనెల 7వ తేదీ రాత్రి చంద్రశేఖరరావు బాత్‌రూంలో కాలుజారి పడినప్పుడు తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. ఆయన్ని కుటుంబసభ్యులు సోమాజిగూడలోని యశోదా ఆస్పత్రిలో చేర్చారు. వైద్యులు ఆయనకు తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సహచర మంత్రి అనసూయ సీతక్క, మాజీ మంత్రి షబ్బీర్ అలీతో కలిసి యశోదా ఆస్పత్రికి వెళ్లి మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించారు. రేవంత్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లినప్పుడు మాజీ మంత్రి కేటీఆర్ ఎదురెళ్లి, సీఎం కేసీఆర్ ఉన్న వార్డుకు తీసుకొచ్చారు. అక్కడే వారిద్దరూ కొంతసేపు మాట్లాడుకున్నారు. బెడ్‌పై ఉన్న మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్‌రెడ్డి పరామర్శించే సమయంలో సంఘటన

మిగతా 7లో..

### సీఎం క్యాంప్ ఆఫీస్‌గా

# ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ!

**మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**అధికారులు, ఫ్యాకల్టీతో భేటీ.. సంస్థ కార్యకలాపాల గురించి వాకబు**

**ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని సొంతింట్లోనే సీఎం.. ప్రజాభవన్ సీఎం క్యాంపు కార్యాలయాన్ని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీకి తరలించే యోచన..**

**అదే జరిగితే అక్కడి శిక్షణ సంస్థను ప్రజాభవన్‌కు మార్చే అవకాశం**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. అందులో భాగంగా ఆదివారం మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రాన్ని (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ) సందర్శించారు. అక్కడి బోధన సిబ్బందితో సమావేశమయ్యారు. సంస్థ కార్యకలాపాల గురించి వాకబు చేశారు. ఉద్యోగులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ డీజీ డాక్టర్ శశాంక్ గోయల్ సంస్థ కార్యకలాపాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రేవంత్‌కు వివరించారు. అనంతరం సంస్థలోని వివిధ బ్లాకులను రేవంత్‌రెడ్డి సోలార్ పవర్ వాహనంలో కలియతిరుగుతూ పరిశీలించారు. సీఎం వెంట రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, హైదరాబాద్ జిల్లా

మిగతా 7లో..

## గులాబీ దళంలో బీటలు?

ఉద్యమ ఆశయాలను నెరవేర్చకపోవడంతో గులాబీ బాస్‌కు పరాజయం ఎదురైందా?

రెండున్నర దశాబ్దాల ఉద్యమ నేత టీఆర్ఎస్‌లో అసమ్మతి రాగాలా ?

కెసిఆర్‌కు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో చోటు చేసుకున్న ప్రమాదం వెనుక అంతఃపుర రహస్యం ఏమిటి?

7లో..

## 19న ఇండియా సమావేశం


టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




ఇండియా గ్రూప్ నేతలు త్వరలో సమావేశం కానున్నారు. డిసెంబర్ 19న ఢిల్లీలో ఈ సమావేశం జరగనుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఎన్డీఏను ఓడించాలని నేతలు భావిస్తున్నారు. అయితే ఈసారి జరిగే సమావేశంలో కాంగ్రెస్ కఠిన పరిస్థితులు ఎదుర్కుంటోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘోర ఓటమిపాలైంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ల్లో బీజేపీ విజయం సాధించింది. కాంగ్రెస్ గెలుపు తెలంగాణలో మినహా మిగతా రాష్ట్రాల్లో చెప్పుకోదగ్గ ఫలితాలు ఆ పార్టీ సాధించలేదు. దీంతో ప్రధాన ప్రతిపక్షం, ఇండియా కూటమికి చెందిన ప్రధాన పార్టీ కాంగ్రెస్ పై సీట్ల పంపకంలో ఒత్తిడి తెచ్చే అవకాశమూ లేకపోలేదు. సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో విభేదాలను కూడా కాంగ్రెస్ పరిష్కరించుకో వడంతో.. ఆయన కూడా త్వరలో జరిగే సమావేశానికి హాజరుకానున్నట్టు తెలుస్తోంది. అఖిలేష్, బీహార్ సీఎం నితీష్ కుమార్ గైర్హాజరుతో డిసెంబర్ 6న జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కూడిన ఎన్డీఏ కూటమిని ఢ కొట్టడానికి ప్రతిపక్ష నేతలు ఇండియా కూటమిగా జతకట్టారు.

### పలు కార్పొరేషన్ ఛైర్మన్ల

## నియామకాలు రద్దు





రాష్ట్రంలో పలు కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకాలను రద్దు చేస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మొత్తం 54 కార్పొరేషన్ల ఛైర్మన్ల నియా మకాలు రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వు లు జారీ చేసింది. డిసెంబరు 7న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగా, తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో నియమితులైన ప్రభుత్వ సలహాదారుల నియామ కాలను కూడా రద్దు చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వంలో ఏడుగురు అధికారులను సలహా దారులుగా నియమించగా, నియమితులైన సోమేశ్‌కుమార్, చెన్నమనేని రమేష్, రాజీవ్ శర్మ, అనురాగ్ శర్మ, ఏకే ఖాన్, జీఆర్ రెడ్డి, ఆర్.శోభ నియామకాలను ప్రభుత్వం రద్దు చేసింది.

## ఆర్టికల్ 370 రద్దుపై నేడే తీర్పు

**కాశ్మీర్ లోయలో కట్టుదిట్టమైన భద్రత**

**సుప్రీం జడ్జిమెంట్‌పై సర్వత్రా ఉత్కంఠ**




శ్రీనగర్: కశ్మీర్‌కు సంబంధించిన అత్యంత కీలకమైన రా జ్యాంగ 370వ అధికరణ రద్దుపై సోమవారం (నేడు) సుప్రీంకోర్టు కీలక తీర్పువెలువరిస్తుంది. ఈ నేపథ్యంలో కశ్మీర్‌లో ప్రతిపక్ష కూటమి గుప్కార్ స్పందించింది. తీ ర్పు తమకు అనుకూలంగా ఉ ంటుందని ఆదివారం ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్వపు జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి ఉంటూ వచ్చిన ప్రత్యేక హోదాను సంబంధిత ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ , రాష్ట్రాన్ని జమ్మూ కశ్మీర్‌గా విభజి స్తూ కేంద్రంలోని మోడీ సారథ్యపు ఎన్‌డిఎ ప్రభుత్వం 2019 సంవత్సరంలో సంచలనాత్మక నిర్ణయం తీసుకుం ది. దీనిపై పలు ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అధికరణ ర ద్దు రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందా? అనే విషయంపై అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువడుతుంది. ఈ ఆర్టికల్ పునరుద్ధరణకు వీలు కల్పించే తీర్పు వెలువడుతుందని గుప్కార్ భావిస్తోంది. ఈ కూటమిలో నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి ఇతర విపక్షాలు ఉన్నాయి. తీర్పు నేపథ్యంలో పరిణామాలను ఎదుర్కొనేందుకు జమ్మూ కశ్మీర్ అంతటా విస్తృతస్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

**తీర్పు ఎటువంటిదైనా గౌరవించాలి : బిజెపి**

సుప్రీంకోర్టు తీర్పుపై ఏ పార్టీ కూడా రాజకీయాలకు దిగవద్దని, తీర్పు ఎటువంటిదైనా అంతా గౌరవించి తీరాల్సిందేనని బిజెపి స్పష్టం చేసింది.

మిగతా 7లో..

# పదేండ్లు మీరేం చేశారు?

**రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే ఏం చేశారని మాజీ మంత్రి, ఎంఎల్‌ఏ హరీశ్‌రావు మాట్లాడుతున్నారని, దాదాపు పదేళ్లుగా ఆయన ఏం చేశారో చెప్పాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. గత ప్రభుత్వం రహదారుల మీద శ్రద్ధ పెట్టలేదని ఆయన ఆరోపించారు. ఎవరి మీద కావాలని కక్ష సాధించమని, తప్పులు ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రిగా కో మటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం ఉదయం సచివాలయంలోని 5వ అంతస్తులోని రూమ్ నెంబ ర్ 11లోని తన కార్యాలయంలోబాధ్యతలను స్వీకరించారు. ముందుగా వేదపండితులు నిర్వహించిన పూజల అనంతరం సరిగ్గా ఉదయం తొమ్మిదిన్నరకు బాధ్యతలు స్వీకరించిచారు.



సచివాలయంలో మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం తొమ్మిది దస్త్రాలపై ఆయన సంతకాలు చేశారు.

**14రోడ్లకు నేషనల్ హైవేలుగా హోదా పెంచాలి**

ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ రోడ్ల నిర్వహణే తమ మొదటి ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ఢిల్లీకి వెళ్లి సోమవారం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన్నవిస్తానని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 14 రోడ్లను నేషనల్ హైవేలుగా హోదా పెంచాలని, రీజనల్ రింగ్ రోడ్ సౌత్‌ను నేషనల్ హైవేగా గుర్తించాలని, విజయవాడ, హైదరాబాద్ రోడ్డును ఆరు లేన్‌లకు పెంచాలని, హైదరాబాద్- కల్వకుర్తి రోడ్డును నాలుగు లైన్‌లు చేయాలని గడ్కరీకి విన్నవిస్తానని ఆయన తెలిపారు. సెంట్రల్ రోడ్డు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌ను పెంచాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు రెండున్నర గంటల్లో చేరుకునేలా రోడ్లను అభివృద్ధి చేస్తామని మిగిలిన వాటిని 2 నుంచి 3 ఏళ్లలో పూర్తి చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలోని రహదారులను నెలరోజుల్లోగా పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు ఆయన పేర్కొన్నారు. భువనగిరి ఎంపి పదవికి నేడు రాజీనామా చేస్తానని ఆయన తెలిపారు. రానున్న వంద రోజుల్లో తమ ప్రభుత్వం ప్రకటించిన

మిగతా 7లో..

TIMES OF VARTHA (11-12-23)f_times of varha main (13-2).qxd 12/11/2023 5:29 AM Page 2



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన శంకర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీటీసీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి అంత్యక్రియల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సిద్ధ రామేశ్వర ఆలయానికి విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

దక్షిణ కాశీగా పిలవబడుతున్న భిక్కనూర్ సిద్ధారామేశ్వర స్వామి ఆలయానికి భిక్కనూరు పట్టణానికి చెందిన బందుగుల బాలయ్య కుటుంబ సభ్యులు రూ.51 రూపాయలు విరాళం అందజేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు సిద్ధగిరి శర్మ వారికి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. స్వామివారి చిత్రపటాన్ని బహుకరించినట్లు ఆలయ చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు.

## పుస్తె మట్టెలు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూర్

భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుడు పెంటల శ్రీనివాస్ గౌడ్, జ్యోతి ల కూతురు సాత్విక ప్రశాంత్ గౌడ్ ల వివాహానికి కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేశారు. కరీంనగర్ పాల డైరీ లో పాలు పోసిన సందర్భంగా వారు తోడ్పాటు అందించారు. ఈ కార్యక్రమంలో డైరీ అసిస్టెంట్ మేనేజర్ మూసికం రాజు గౌడ్, సూపర్వైజర్ బొట్ల ప్రవీణ్, సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పాలకవర్గ సభ్యులు మల్లేశం, సిద్ధ రాములు, చంద్రారెడ్డి, చంద్రయ్య, నరసింహులు మరియు ఉత్పత్తిదారులు పాల్గొన్నారు

## మానవతా దృక్పథంతో కేసీఆర్‌ను పరామర్శించిన రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

సంస్కారం అంటే ఇలానే ఉంటుందేమో అని అనిపించింది.ఎందుకంటే రాజకీయంగా ప్రత్యర్థులైనప్పటికీ మాన వత్వం లో మాత్రం మనుషులమే అని గుర్తించుకొని ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి కూడా తనను ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన,మాజీ అప్పటి ముఖ్య మంత్రి ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ యొక్క ఆరోగ్య వివరాలు నేరుగా తెలుసుకునేందుకు ఆసుపత్రికి వచ్చి పరామర్శించిన ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి సంస్కారానికి మారు పేరుగా నిలుస్తున్నారు.

## తప్పిపోయిన దేవునిపల్లి యువకుడు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామా రెడ్డి మున్సిపల్ కేంద్రంలోని దేవుని పల్లి గ్రామానికి చెందిన సూర్ణ సాయి కుమార్ శంకర్, వయస్సు:18సం, తేదీ:06-12-2023 బుధవారం రోజు సాయంత్రం దాదాపు 7:00 గంటల సమయంలో ఇంట్లో గొడవ పడి బయటకి వెళ్ళినాడు. ఇప్పటి వరకు తిరిగి రాలేదు. ఎవరికైనా ఈ వ్యక్తి కనిపిస్తే దేవుని పల్లి పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించగలరు. దేవుని పల్లి ఎస్ హెచ్ ఓ 8712686150, రూరల్ సీఐ 8712686148 నంబర్లను సంప్రదించగలరు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్ రాథోడ్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్రంలోనూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టబోయే అభివృద్ధి, సంక్షేమ, పథకాలు పార్టీలకు, కుల,మతాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ అందించడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్షమని, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్ రాథోడ్ స్పష్టం చేశారు. బాన్స్ వాడ నియోజకవర్గం లోని బీర్కూర్ మండల కేంద్రం లో రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షులు బోయిని శంకర్ తో కలిసి ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మొన్న జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి సంపంగి రమేష్ అను బైరాపూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ది దారుడు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసినందుకు డబుల్ బెడ్ రూమ్ కాళీ చేయాలనీ బెదిరించి నారు అని రవీందర్ రెడ్డి దృష్టికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు, కానీ వ్యక్తి గతము గా ఎవరిని ఉద్దేశించి మాట్లాడలేదు. ఆయన మంచి ఉదేశ్యముతో ఉన్నారు. పార్టీ లకు అతీతముగా ఆయనతో పనులు చేసుకుందామని నిన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రావు, సీతక్క,కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లతో కలిసి నియోజకవర్గం గురించి వివరించడం జరిగినది. గతంలో వివిధ పథకాల పేరిట మీరు చేసిన అవినీతిని రివీల్ చేయించి, ఆరు గ్యారెంటీల పథకాన్ని పార్టీ లకు అతీతముగా లబ్ది దారులకు చేరేటట్టు చేసి మీకంటే ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. త్వరలో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి నిజాంసాగర్ కాలువ ద్వారా నీటిని విడుదల చేయిస్తామని తెలిపారు. రవీందర్ రెడ్డి సహకారం తో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని చెపుతు. వ్యక్తి గత దుషనాలకు వెళ్లవద్ద ని చెప్పారు.గతంలో లాగా బెదిరింపులు చేస్తే వదిలిపెట్టేది లేదని, అలాగే మా కార్యకర్తలు తప్పు చేసిన సమర్ధించమని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిరిజన విభాగం ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ , సొసైటీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ,రాష్ట్ర మైనారిటీ కార్యదర్శిఎక్బల్ ,,మాజీ సర్పంచ్ సానేపు గంగారాం, బస్వారాజు పటేల్ ,టౌన్ అధ్యక్షులు యామ రాములు, చందు ,సాయబ్ రావు, కృష్ణా రెడ్డి, సుధాకర్, రామ్ చందర్, శివ రాజ్, చిన్న రాములు, మొగులు గౌండ విజయ్ కుమార్, లక్ష్మన్ , డీసీసీ ఉపాధ్యక్షులు గంగా ప్రసాద్ , అడ్వకేట్ బానోత్ రమేష్ ,సంజీవ్ రెడ్డి, మొయినుద్దీన్, వర్ని సొసైటీ డైరెక్టర్ గంగప్ప , నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌ల సిఆర్‌పి అసోసియేషన్

### తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా షేక్ మహబూబ్ పాషా ఎన్నిక.



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

విద్యా శాఖ సమగ్ర శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ల రాష్ట్ర స్థాయి సర్వ సభ్య సమావేశం ఆదివారం హైదరాబాదులో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ నీ పునార్మించారు. ఈ నియామకంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నారు. తదనంతరం డెప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ,ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు దుందిగాల్ యాదగిరి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , సహదేవ్, మహబూబ్ పాషా షేక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవిందర్ మాధవ్ ఉపాధ్యక్షులు చందు, జానకిరామ్, మహేందర్, కృష్ణ,సత్యనారాయణ,అన్ని జిల్లా ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మహబూబ్ పాషా స్పందిస్తూ భట్టి విక్రమార్క సహకారంతో 100 రోజుల లోపు ఎం టి ఎస్ సాధించడం తో పాటు, రెగ్యులర్ కొసం కృషి చేస్తానన్నారు.

## విజయానంద్‌కు పబ్లిక్ రిలేషన్స్ అవార్డు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రానికి చెందిన జీలకర్ర విజయానంద్ పబ్లిక్ రిలేషన్స్ అవార్డు దక్కింది. జెసిఐ సీనియర్ మెంబెర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోన్ 12 మొదటి కాన్ఫరెన్స్ హైదరాబాద్ లోని ప్రైవేట్ హెూటల్ లో జరిగింది. ఇందులో బాగంగా 10 విభాగాలలో స్మార్ట్ అవార్డ్స్ అందజేశారు. అయితే అచివర్ పబ్లిక్ రిలషన్స్ అవార్డ్ ను ఇంధూర్ కు చెందిన సెనేటర్ విజయానంద్ కు లభించింది. వీరు 2011 నుంచి జెసిఐ జిల్లా, జోన్, నేషనల్ లెవెల్ లో సేవలందించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ స్మార్ట్ అవార్డ్ ను ఇంటర్నేషనల్ ఆఫీసర్ సునీల్ కుమార్, ఎస్ఎంఎస్ జోన్ చైర్మన్ మనోజ్ టక్కర్, నేషనల్ ఆఫీసర్స్ వినయ్ మెహతా, కమల్ కుమార్ చేతుల మీదుగా విజయానంద్, లావణ్యకు ప్రధానం చేశారు. ఈ అవార్డ్ దక్కడం చాలా గర్వంగా ఉందని విజయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వివిధ జిల్లాల ఎస్ఎంఎస్ అధికారులు, సభ్యులు పాల్గొన్నారు..

# ప్రజల రుణం తీర్చుకుంటాను





టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలో ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు పాల్గొన్నారు . మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం సాయిబాబా మందిరం నుండి పార్టీ కార్యకర్తలు అభిమానుల తో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ( ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ) , చేయూత ( రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా) పథకాన్ని ప్రారంభించారు . స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గజమాలతో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో పాల్గొన్నారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు . 15 సంవత్సరాలుగా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు .

## కూచిపూడి నృత్యం నేర్చుకుంటున్న చిన్నారులకు గజ్జె పూజ నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవి విహార్ లో శ్రీ వీరాంజనేయ స్వామి క్షేత్రంలో ఆదివారం కూచిపూడి నృత్యాన్ని శిక్షణ తీసుకుంటున్న చిన్నారులకు ఆలయ ప్రాంగణంలో గజ్జ పూజ నిర్వహించి, నటరాజ స్వామివారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యాన్ని నేర్చుకుంటున్న చిన్నారుల పాదాలకు గజ్జలు కట్టి పూజ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కూచిపూడి నాట్య గురువులు వంశీ ప్రతాప్, హర్షిత, ఆలయ పూజారి హరీష్ పంతులు దేవాలయ కమిటీ ప్రతి నిధులు కాలనీ వాసులు, తది తరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
11-12-2023


# ఆరోగ్య శ్రీ పథకాన్ని స్వాగతిస్తున్నాం

**దీనిని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా తుంగలో తొక్కింది**

**రాష్ట్ర ప్రభుత్వం దీనిని సమర్ధవంతంగా అమలు చేయాలి**

**దీనిపై ప్రధాని మోడీ ఫోటో పెట్టాలని డిమాండ్**

**రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్య శ్రీ పథకాన్ని స్వాగత్తిస్తున్నామని, గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ బారిన పడిన వారిని ఆదుకొని ఉంటే ఎంతో మందికి ఒక ఆశ్రయం కల్పించినట్టు ఉంటుండేది కానీ ఇక్కడ బి ఆర్ ఎస్ ప్రభుత్వం దాన్ని తుంగలో తొక్కరాని అన్నారు. అయినా కేంద్రం ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అమలు చేసి ఇక్కడ కూడా అమలు చేయాలనీ ఎన్ని సార్లు కోరినా ఇక్కడ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఒక వేల పట్టించుకోని ఉంటే ఆ రోజు కోవిడ్ కే కాకుండా మిగితా వ్యాధులకు ఉపయోగపడే విధంగా తప్పులను ఈ ప్రభుత్వం చెయ్యవద్దని కోరారు. చాలా మందికి ఒక విషయం తెలవదని, కేంద్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకు 60 % నిధులు అందచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఇచ్చి రాజీవ్ ఆరోగ్య శ్రీ పేరు పెట్టడం జరిగిందని అన్నారు. కానీ కేంద్రం ప్రభుత్వం ఈ పథకం కింద 60 % నిధులు ఇస్తే ఆరోగ్య శ్రీ మీద నరేంద్ర మోదీ ఫోటో పెట్టకపోవడం బాధాకరం, విచారకరం అన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరవృతం కాకుండ చూసుకోవలని అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పెదలను కాపాడుకుంటుందన్నారు. ఇక్కడ మాత్రం పేర్లు మార్చి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం అయినా పేదల కోసం పని చేయాలనీ అన్నారు. కేంద్రం నిధులతోనే రాష్ట్రాలు, అభివృద్ధి జరుగుతాయన్నారు. అధికారులు వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నరేంద్ర మోదీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కేంద్రం ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారం అవసరం ఉన్నా నా వంతుగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శనం, డిప్యూటీ సూపరిడెంట్ బాలరాజ్, బిజెపి నాయకులు నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం



**యువకులు రక్తదానానికి ముందుకు రండి**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు కర్షక్ బి.ఏడ్ కళాశాలలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్ లు తెలియజేసారు.తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో 3500 మంది చిన్నారులు ఉన్నారని వారికి ప్రతి 15 నుండి 20 రోజులకు ఒకసారి రక్త మార్పిడి చేసుకోవాల్సి ఉంటుందని, ప్రస్తుతం రక్తనిధి కేంద్రంలో రక్త నిలువలు లేకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని నిర్వాహకులు తెలియజేసారు. చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గడచిన సంవత్సరం కాలంలోనే 1650 యూనిట్ల రక్తాన్ని చిన్నారుల కోసం ఇవ్వడం జరిగిందని,కామారెడ్డి జిల్లా రక్తదాతలంటే తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని ఈ రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున రక్తదాతలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల అనిల్, కిరణ్,సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,రమణలు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా సమస్యలను వెంటనే పరిష్కారించాలి

**తెలంగాణ నూతన రాష్ట్ర ( సీఎం) గా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి కి,నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వనికి శుభాకాంక్షలు....**

**( ఏఐఎస్బి) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్...**



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ( సీఎం) ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి కి,నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వనికి ( ఏఐఎస్బి ) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతు తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగా సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని కోరారు.పెండింగ్లో ఉన్న 5,300 కోట్ల పీజు రియాంబర్స్మెంట్,స్కాలర్ షిప్లు వెంటనే విడుదల చేయాలి,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి మరియు ప్రభుత్వ పాఠశాలలను మెరుగు పరిచి కార్పొరేట్ వ్యవస్థను అంతం చేయాలి,సాంఘిక సంక్షేమ హాస్టళ్ళకి సొంత పక్క భవనాలనూ నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలి,తెలంగాణకూ ఆత్మగౌరవం అయినటువంటి తెలంగాణ యూనివర్సిటీని అభివృద్ధి చేసి కొత్త కోర్సులు తీసుకూరావాలి అలాగే తెలంగాణ యూనివర్సిటీలో బీటెక్ కాలేజ్ నూ ఏర్పాటు చేయాలని ఆయన నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వని కోరారు.

## అయ్యప్ప ఆలయంలో గణపతి హెూమం..



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో గణపతి హెూమం ఆదివారం ఉదయం ప్రారంభమైంది. ఆలయ కోశాధి కారి ధనగారి కృష్ణారెడ్డి 18 వ పడి, రుషితుల్య కార్యక్రమం పురస్కరించుకొని వేరే పండితులు గణపతి హెూమం ప్రారంభించారు.ఈ సందర్భంగా నవగ్రహ దేవతలకు పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కసిరెడ్డి, సాయి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సవిత, లక్ష్మీ, తదితరులు, పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రస్తుతం యధావిధిగా ప్రతి సోమవారం కొనసాగిస్తామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మృతికి సంతాపం తెలియజేసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, హెచ్ యు జే మాజీ కార్యదర్శి నర్సింగరావు మృతి పట్ల కామారెడ్డి టీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి మాట్లాడుతూ ఇటీవల మృతి చెందిన స్వర్గీయ ఎర్రం నర్సింగ్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుండి గత కొన్ని సంవత్సరాలుగా ఫెడరేషన్ కు ఎనలేని సేవలందించారన్నారు. రాష్ట్రంలో ఏ జర్నలిస్టుకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆయనను కలవడానికి వెళ్లిన ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలను పరిష్కరించే వారన్నారు. అలాంటి వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం దురదృష్టకరమన్నారు. జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులు మారడానికి కారణం గత ప్రభుత్వం జర్నలిస్టులను పట్టించుకోకపోవడమే కారణమన్నారు. ప్రతిరోజు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారతులుగా ఉంటూ వార్తలను సేకరిస్తూ ప్రచురిస్తున్న విలేకరులను ప్రస్తుతం కొలువుదీరిన ప్రభుత్వం అయినా జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు. ఇప్పటివరకు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను గుర్తించి వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సిద్ధ గౌడ్, కార్యదర్శి బొక్కల వేణు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ప్రవీణ్ గౌడ్, కో కన్వీనర్ బాలాజీ, ఉపాధ్యక్షుడు కర్ణాకర్, కోశాధికారి పట్నం నర్సింలు, ఉపాధ్యక్షుడు దశరథం, కార్యవర్గ సభ్యులు భాస్కర్, సభ్యులు మోహన్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అంబటి నాగరాజు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా జిల్లాకు చెందిన అంబటి నాగరాజు నియమితులయ్యారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ రాష్ట్ర మహాసభలు ఢిల్లీలో నిర్వహించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాని శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణ యూనివర్సిటీ శాఖకు చెందిన అంబటి నాగరాజును తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకం చేసినట్లగా రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులందరినీ దేశభక్తి వైపు జాతీయత భావం వైపు, నడిపిస్తానని అదేవిధంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర శాఖకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన

**బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నాయకులు.....**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర నూతన మహిళా శిశు సంక్షేమ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి సీతక్కను ఆదివారం బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పూర్వ ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాసరావు తోపాటు మైలారం భాస్కర్ రెడ్డి,సుధాకర్, తదితరులు, ఉన్నారు.

## డాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీలక నిర్ణయాలు

**ఫిబ్రవరిలో పెద్ద ఎత్తున డాన్స్ ప్రోగ్రాం**

**ప్రతి ఒక్క డాన్స్ మాస్టర్ కి అసోసియేషన్ గుర్తింపు కార్డు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించారు.డాన్స్ అసోసియేషన్ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సంస్థ గౌరవ సలహాదారులైన పసునూరి వినయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ప్రతినెలా తమ డాన్స్ అసోసియేషన్ నుంచి కార్యక్రమాలు నిర్వహించాలని,ఫిబ్రవరి నెలలో ఓ పెద్ద ఎత్తున్న డాన్స్ కార్యక్రమం ఏర్పాటుచేయాలని, ప్రతి ఒక్క డాన్సర్ కి, డాన్స్ మాస్టర్స్ కు ఫిబ్రవరి నెలలో అసోసియేషన్ ఐడి కార్డులను అందచేస్తామని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తోగటి ఆనంద్ బాబు, తోట సతీష్ అన్నారు. సంస్థలో మెంబెర్స్ గా కొనసాగుతున్న డాన్సర్స్ ఎవరైనా తమ సొంతంగా డాన్స్ ఇన్స్టిట్యూట్స్ నడుపుతున్న వారికి అసోసియేషన్ నుంచి అసోసియేషన్ గుర్తింపు సర్టిఫికెట్ అందచేయటం జరుగుతుందని వివరించారు. అనంతరం పలు అంశాలపై కార్యవర్గంతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తోట ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి బాశెట్టి మృనాలిని, కో-ఆర్డినేటర్ రజిని, పి.ఆర్.ఓ రాము, ఈ.సి మెంబర్ బాబి, సంయుక్త కార్యదర్శి గీతాంజలి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు మద్దుకూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

శ్రీ దత్త జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని నిజామాబాద్ దత్త నిర్మల ఆశ్రమ వ్యవస్థాపక చైర్మన్ సాంబయ్య శాస్త్రి కోరారు. ఆదివారం అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. 35 సంవత్సరం పురస్కరించుకొని సహస్ర కరశారాధన ఉంటుందని, 8 రోజులపాటు ఉత్సవాలు ఉంటాయని ట్రస్టు సభ్యులు తెలిపారు. వేద పండితులు శ్రీకాంత్ శర్మ, రాధిక, వసంత, లక్ష్మీ మాతాజీ, వారి వెంట ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

తెలంగాణ సమగ్ర శిక్ష విద్యాశాఖలో పనిచేస్తున్న రాష్ట్ర నాయకులు ఆదివారం హైదరాబాలో తన నివాసంలో నూతన ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన భట్టి విక్రమార్క ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జేఏసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా తాము విద్యాశాఖలో 15 సంవత్సరాలుగా కీలకంగా పనిచేస్తున్నామని, కావున తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి, త్వరలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-12-23)f_times of varha main (13-2).qxd 12/11/2023 5:29 AM Page 4



# ఫ్రీ హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ**

**ఇన్నర్ వీల్ క్లబ్ ల ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేద ప్రజల కోసం ఉచితంగా నిర్వహించే ఫ్రీ హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ సూచించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవ్ వాడాలో గల రావూజి సంఘం స్కూల్లో ఫ్రీ హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఇందులో సుమారు 8 రకాల స్పెషలైజేషన్ వైద్యుల ద్వారా వైద్య పరీక్షలకు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ సమాజ సేవ కార్యక్రమంలో భాగంగా మహిళా క్లబ్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఎంతో వేద ప్రయాసాలతో ఈ క్యాంపును ఏర్పాటు చేయడం ద్వారా దీనిని పూర్తిస్థాయిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయితే ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఈ హెల్త్ క్యాంప్ తూతు మంత్రం గా కాకుండా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు



అందజేయడమే కాకుండా అవసరమైన వారికి తగిన చికిత్స అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలు ఒక సేవా దృక్పథంతో ముందుకు వచ్చి సమాజానికి సేవ అందిస్తున్నందున వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ వివిధ స్వచ్ఛంద సంస్థలు సైతం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. ఇందులో భాగంగా చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ నవీన్ రెడ్డి, పల్మనాలజిస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, దంత వైద్య నిపుణులు డాక్టర్ స్రవంతి చిద్రవార్, డాక్టర్ తేజస్వి కల, చర్మ వైద్య నిపుణులు డాక్టర్ మానస, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుమంగళ, కంటి వైద్య నిపుణులు



డాక్టర్ మంజు తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత పాండు, సులోచన రాణి, ఇన్నర్ వీల్ క్లబ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ స్రవంతి చిద్రవార్, నందిని గిల్డా, ఐ ఎస్ ఓ వైశాలి సుబేదార్, సాక్షి బన్సల్, డాక్టర్ మానస, నేహా అగర్వాల్, రావుజి సంఘం కన్వీనర్ గంగోని నరేష్ కుమార్, అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి లడ్డు నరసన్న, అంజి, వేణు, లక్ష్మణ్, రాజ్ కిషన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో ఛాంపియన్షిప్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 42వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో ఛాంపియన్షిప్ విజయవంతంగా ముగిసింది. నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ లో గల శ్రీ గీత కాన్వెంట్ స్కూల్లో గత మూడు రోజులుగా ఈ టోర్నీ జరిగింది. వివిధ విభాగాలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలకు పంపనున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కన్వీనర్, కరస్పాండెంట్ గంగాసాగర్, సెక్రెటరీ జనరల్ తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ నాతి కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా, స్టేట్ అబ్జర్వర్ ఒలంపిక్ అసోసియేషన్ తెలంగాణ నుంచి ఏ. లింగయ్య, ప్రశాంత్ అబ్జర్వర్ సాట్స్, విశిష్ట అతిథులుగా నందిపేట్ ఎంపిటిసి రాజు, సిహెచ్ కొండూరు ఎంపిటిసి రాజు, బిల్లా అనిల్ చైర్మన్ నిజామాబాద్ డిస్ట్రిక్ట్ ఖో ఖో సంఘం, అధ్యక్షుడు జీవీ భూమా రెడ్డి, నిజాంబాద్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండీ అతీకుళ్ల, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ నాగేశ్వరరావు, ఎం సుజాత ఈ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వంద రూపాయలకే కిలో చికెన్..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కిలో చికెన్ వంద రూపాయలకే అంటే జనం ఊరుకుంటారా.. పోటీలు పడి మరీ చికెన్ను చౌకధరకు కొనిగోలు చేసేందుకు ఎగబడ్డారు. అయితే, చికెన్ ఇంత అగ్గువగా దొరకడానికి కారణం ఏమిటంటే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నుంచి బిజెపి తరఫున పోటీ చేసిన ధన్పాల్ సూర్యనారాయణ అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. బిజెపికి ఓటు వేసి గెలిపించిన ఇందూరు నగర ప్రజలకు ఇందూరు వీక్లీ మార్కెట్లోని శ్రీ గంగా భవాని క్వాలిటీ చికెన్ మార్ట్ యజమాని, బిజెపి అభిమాని బానాల ప్రణీత్ ఆదివారం ఒక్కరోజు మాత్రమే కేవలం వంద రూపాయలకే కిలో చికెన్ విక్రయించారు. ఈ విషయం తెలుసుకున్న జనం చికెన్ మార్ట్కు పెద్ద సంఖ్యలో హాజరై కొనుగోలు చేశారు. ఆదివారం దాదాపు 2వేల కిలోల చికెన్ అమ్మినట్లు యజమాని తెలిపారు.

## బిజెపి శాసనసభాపక్ష నేతగా

# రాజాసింగ్‌కే ఛాన్స్ !

### రెండు రోజుల్లో పార్టీ ప్రకటించే అవకాశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర బిజెపి ఎల్పీ పక్ష నాయకునిగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను నియమిస్తారని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గ్రేటర్ నగరంలో అదే నియోజకవర్గం నుంచి 2014 నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. ఈనేపథ్యంలో హైకమాండ్ రాజాసింగ్‌ను నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎల్పీ నేత నియామకం విషయంలో పార్టీలో రెండు నుంచి సందిగ్ధత నెలకొంది. ఈఎన్నికల్లో 8 మంది గెలుపొందడంతో ఆసారి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు కామారెడ్డిలో కెసిఆర్, రేవంత్ రెడ్డిని ఓడించిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి కూడా రేసులో ఉన్నట్లు వినిపించాయి. పార్టీ పెద్దలు చివరకు రాజాసింగ్ వైపే అధిష్టానం మొగ్గు చూపినట్లు సమాచారం. బిజెపి ఎల్పీనేత ఎంపిక చేయడంపై స్పష్టత ఇవ్వకపోవడంపై రాజాసింగ్ అలకబూనిన విషయం తెలిసిందే. రెండు రోజుల్లో ప్రకటన చేస్తారని పార్టీ సీనియర్లు పేర్కొంటున్నారు.



## విద్యుత్ శాఖలో 18 సం.గా విధులు నిర్వహిస్తున్న షబ్బీర్ అలీ ఇంట్లో ఎలా పని చేస్తారు

**శాబజ్ అనే మైనారిటీ శాఖ ఉద్యోగి 15 సం.గా**

**షబ్బీర్ అలీ ఇంట్లో పని చేస్తున్నారు**

**7 సార్లు ఎమ్మెల్యేగా ఓడిన వ్యక్తి ఏ హెూదాలో షబ్బీర్ ఇంట్లో పని చేస్తారు.**

**కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి**





టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ ఇంట్లో విద్యుత్ శాఖలో 18 సం. గా నాయక్ అనే ఉద్యోగి, మైనారిటీ శాఖలో 15 సం. గా శాభాజ్ అనే ఉద్యోగి వారి ఇంట్లో ఎలా విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ లెక్కన వీళ్ల జీతాల ద్వారా ఇప్పటికి 2 కోట్ల పైనే ప్రజా ధనం వృధా చేసినట్టు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకనైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విలేకరుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ శాఖ లో జరిగిన 80 వేల కోట్ల రూపాయల అవినీతి గురించి చర్చ జరుగుతున్న నేపథ్యంలో, కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్ అలీ ఇంట్లో నాయక్ అనే విద్యుత్ శాఖ ఉద్యోగి 18 సంవత్సరాలుగా పని చేస్తున్నారనీ అతని జీతం నెలకి లక్షన్నర ఉంటుదని, శాబజ్ అనే మైనారిటీ శాఖ ఉద్యోగి 15 సంవత్సరాలుగా షబ్బీర్ అలీ ఇంట్లో పని చేస్తున్నారనీ అతని జీతం కూడా లక్ష రూపాయల పైనే ఉ ంటుదన్నారు. 7 సార్లు ఎమ్మెల్యే గా ఓడిన వ్యక్తికి ఏ హెూదాలో షబ్బీర్ ఇంట్లో పని చేస్తున్నారనీ ప్రశ్నించారు. ఈ లెక్కన వీళ్ల జీతాల ద్వారా ఇప్పటికి 2 కోట్ల పైనే ప్రజా ధనం వృధా చేసినట్టు కాదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, మాణిక్ టాకుర్, షబ్బీర్ అలీ ఇంటికి పోయినప్పుడు ఈ ఉ ద్యోగస్తులు టీ ఇచ్చి ఉంటారని అన్నారు. ముఖ్యమంత్రి ఇకనైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆహారాన్ని అందించి కడుపు నింపిన రామ్ ఫౌండేషన్ ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని అయ్యప్ప ఆలయం ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఋషి తుల్య మహెూత్సవంలో . మిగిలిన అన్న ప్రసాదాన్ని బాన్సువాడ రామ్ ఫౌండేషన్ ప్రతినిధులు నిరుపేదలకు పంచిపెట్టి వారి కడుపును నింపారు. బాన్సువాడ పట్టణంలో నిర్వహించే శుభకార్యాలలో మిగిలిన ఆరపదార్థాలను వృధాగా పడి వేయకుండా తమ సంఘం దృష్టికి తీసుకువచ్చినట్లైతే నిరుపేదలకు పంచిపెట్టి సహాయం చేస్తామని బాన్సువాడ రామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగరాజు కండక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ రామ్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస తో పాటు అయ్యప్ప స్వాములు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే హామీల అమలు షురూ

**మున్సిపల్ చైర్మన్ పద్మశరత్ రెడ్డి...**

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

గత ప్రభుత్వం పై విసిగి వేసారి పోయిన తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశామిచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీ ల్లో రెండు పథకాలను అమలు చేయడం హర్షించదగ్గ విషయమని బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని గత ప్రభుత్వం అమలులో నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం మళ్ళీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిందని, ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీ లను అమలుకు శ్రీకారం



చుట్టిందని అన్నారు. మొదటగా మహిళలకోసం మహాలక్ష్మి పేరిట ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిందని, అలాగే నేడు 10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. దీనిబట్టి చూస్తే ప్రతిహామిని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పుడు పెంచినలిమిట్ రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ఎంతో మంది పేదలకు మేలు కలుగుతుందని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా ప్రభుత్వం పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ అంటేనే పేదల ప్రజల పార్టీ అని అన్నారు. ఈ



కార్యక్రమం లో ఆర్డీవో రాజా గౌడ్, వైద్యులు సారిక, రహీం, ఏమ్మార్వో గంగాధర్, మున్సిపల్ కమిషనర్ కమ్మర్ హైమద్, డిపో మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, నాయకులు పాషా, గంగశంకర్, హరికాంత్ చారి, ధాము తదితరులు పాల్గొన్నారు.

## గురువు అనుగ్రహం ఉంటే అంత శుభమే





**హస్త సాముద్రిక సామ్రాట్ , అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

గురువు అనుగ్రహం ఉంటే అంత శుభమే జరుగుతుందని హస్త సాముద్రిక సామ్రాట్ , అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాలు అన్నారు. శ్రీ సాయి భజన మండలి సిల్వర్ జూబ్లీ (25వ) వార్షికోత్సవ వేడుకలను వెంకటలక్ష్మి టాకీస్ రోడ్ వాసవీ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హస్త సాముద్రిక సామ్రాట్ , అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు . సాయినాధుని అనుగ్రహం ఉంటే తలపెట్టిన ఏ పనైనా ఏటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి అవుతాయని సాయి అంటే గురువు అలాంటి గురు అనుగ్రహం మనపై ఉండాలంటే నిత్యం సాయినాధుని ఆరాధిస్తూ ఉ ండాలన్నారు. ఈ భజన మండలికి సాయినాధుని పేరు పెట్టడం చాలా విశేషమని ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం చాలా సంతోష కరమన్నారు.

ఆ సాయినాధుడే నన్ను మీ మధ్యలోకి తీసుకొచ్చి సాయినాధుని ప్రవచనాలు ప్రచారింప చేశారన్నారు . సాయినాధుని నిత్యం పూజించే భక్తులకు ఎల్లవేళలా బాబావారు తోడుగా ఉంటారని గురు యొక్క అనుగ్రహం ఏ శిష్యుడి మీద పడుతుందో ఆ శిష్యుడు ఈ ప్రపంచంలో దేనినైనా సాధిస్తారన్నారు. దత్తాత్రేయ గురు చరిత్ర మరియు సాయిబాబా జీవిత చరిత్రను చదివిన జన్మజన్మల పాపలకు ప్రక్షాళన కలుగుతుందని అంత గొప్పది గురుతత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి భజన మం డలి అధ్యక్షులు గన్నవరపు నాగేశ్వరరావు, వేములపల్లి వెంకటేశ్వరరావు , కటకం చిన్న బాబు , చెరుకురి కృష్ణమూర్తి , చిన్ని కృష్ణారావు, అరవపల్లి నిరంజన్, పసుమర్తి లక్ష్మణరావు , కోదుమూరి మధుసూదన్, దమ్మాలపాటి సుధాకర్, చెన్న ప్రసాద్ , ఇంకా వివిధ దేవాలయాల చైర్మన్లు , పుర ప్రముఖులు కార్పొరేటర్లు భక్తులు ధ్యాన మండలి సభ్యులు విష్ణు సహస్ర బ్యాచ్ సభ్యులు సత్యసాయి సేవా సమితి సభ్యులు అందరూ కలిసి 2,500 మందికి పైగా పాల్గొన్నారు .

# విలువలు లేని హరీష్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడకు

**ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి.. తిన్న సొమ్మంతా కక్కిస్తామని హెచ్చరిక**

**రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు రోజులు కూడా కాకముందే హరీష్ రావు ఇష్టం వచ్చినట్లు మాట్లా డుతున్నారని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువలు లేని హరీష్ రావు తెలంగాణను దోచి మామకి కట్టపెట్టాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చి రెండు రోజులు కూడా కాలేదు అప్పుడే విమర్శలా? అని ప్రశ్నించారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి. తిన్న సొమ్మంతా కక్కిస్తామని హెచ్చరించారు. అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చిన మీరా మా ప్రభుత్వం నుంచి మాట్లాడేది అంటూ హరీష్ రావును ఉద్దేశించి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణను 9 ఏళ్లలో దోచి అప్పుల రాష్ట్రంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తయారు చేశారన్నారు. దోచుకున్న డబ్బులన్నీ మీ మామ దగ్గర పెట్టారని అన్నారు. రైతుబంధు పైసలు వేయడానికి మూడు నెలల సమయం తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ మా గురించా మాట్లాడేది అంటూ నిప్పులు చెరిగారు. అప్పుడే ఏముంది ముందుంది ముసళ్ల పండుగ అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిపుష్టి కోసం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం కావాలని మమ్మల్ని గెలిపించారని తెలిపారు. శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది గంటల్లోనే 6 గ్యారెంటీల పై సంతకాలు చేసారు మన ముఖ్యమంత్రి అని తెలిపారు. తూతూ.మమ. అనుకోకుండా చెప్పిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతు బంధు పైసలు వేయడానికి మీరు తీసు కున్న టైం 3 నెలలు అని గుర్తు చేశారు. గురువింద లాగా ప్రవ ర్తించకండి. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి అంటూ వార్నింగ్ ఇచ్చారు.

## ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీస్‌లతో సమానం

**ఫతేనగర్ డివిజన్లో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి**

**సిసి కెమెరా లను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్లోని భవాని నగర్లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండడం వల్ల ప్రజలందరికీ రక్షణ మార్గమని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సతీష్ గౌడ్ మూసాపేట డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తూము జగదీష్,హౌతలారి రాము తదితరులు పాల్గొన్నారు...

# ఆరోగ్య రక్షణ కోసం మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వేదిక

**రాష్ట్ర, జాతీయ స్థాయిలోని మెడల్ సాధించేందుకు కృషి చేస్తా**

**తెలంగాణ రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

విధి నిర్వహణలో ఆయా వృత్తి వ్యాపారాలలో ఒత్తిడికి గురవుతున్న వారికి ఉపశమనం కలిగించేందుకు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు ఒక వేదికగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ మంథని రాజేందర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్లో గల పాలిటెక్నిక్ గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణంగా క్రీడల్లో ప్రాతినిధ్యం వహించడం అనేది ప్రత్యేకంగా క్రీడల్లో తరచూ ప్రాతినిధ్యం వహిస్తున్న వారితోపాటు నిరంతరం క్రీడల్లో సాధన చేసే వారికే ఉంటుందన్నారు. కానీ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30 నుంచి 80 ఏళ్ల పై వయసు గల వారికి ఇలాంటి ప్రోత్సాహక అథెటిక్స్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి ప్రతి సంవత్సరం ఆరోగ్య సంరక్షణ కోసం అసోసియేషన్ చేపడుతున్న బాధ్యతలు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది సైతం వివిధ పోటీలలో ప్రాతినిధ్యం వహించి ప్రథమ స్థానంలో నిలిచానని తెలిపారు. అదే ఉత్సాహంతో తాజాగా నిర్వహించిన ఈ పోటీలలో సైతం షాట్ పుట్ లో పది మీటర్ల దూరం విసిరి ప్రథమ స్థానం దక్కించుకున్నాను అన్నారు. అంతే కాకుండా జావలిన్ త్రో లో సైతం మొదటి స్థానంలో సాధించానని చేశారు సంతోషం వ్యక్తం చేశారు. 62 ఏళ్ల ఈ వయసులో ఇలాంటి పోటీలలో ప్రాతినిధ్యం వహించి ప్రతిభను వెలికి తీసి ప్రదర్శించే అవకాశం కల్పించిన మాస్టర్స్ అసోసియేషన్ ను అభినందిస్తూ ఆయన ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ మెడల్ సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఉత్సాహాన్ని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని జిల్లా స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన ప్రతి ఒక్కరు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రావీణ్యతను సాధించే దిశగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.




ఇందులో భాగంగా మూడు కిలోమీటర్లు, ఐదు కిలో మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెంతో పాటు షార్ట్ పుట్ త్రో,జావలిన్ త్రో,లాంగ్ జంప్ ఈవెంట్లలో మహిళా పురుషులకు వేరువేరుగా పోటీ లను నిర్వ హించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కన బరిచిన మొదటి మూడు స్థానాల విజేతలకు గోల్డ్, సిల్వర్,బ్రాంజ్ మెడల్ లను బహు కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాజేందర్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్, ప్రధాన కార్యదర్శి బద్దం గోపిరెడ్డి, నిర్వహణ కార్యదర్శి కె.వి. కిరణ్ కుమార్, కోశాధికారి నీతా రెడ్డి, దశరథ్, రేఖారాణి, దినేష్, గోపి,ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సంగీత రావు, అసోసి యేషన్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి లో (మహాలక్ష్మి పథకం) ఆర్టీసీ బస్‌లో మహిళలకు ఉచిత ప్రయాణం

**కార్యక్రమం లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..**

**కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత... జగదీశ్వర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు (మహాలక్ష్మి పథకం) ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణం కార్యక్రమం లో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం చాలసంతోషంగా ఉందన్నారు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ లింగంపల్లి లో మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది, ఈసందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు, రాబోయే రోజులో మిగిలిన నాలుగు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అమలుచేస్తుందని అన్నరు ,...

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన అర్బన్ ఎమ్మెల్యే





**మహిళలకు ఉచిత బస్ ప్రారంభించిన ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకాన్ని సంబంధిత ఆర్టీసీ అధికారులతో కలసి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం సంతోషం అన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని మహిళా సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ స్కిం ను ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వం లాగా కాకుండ నిరంతరం ప్రజలకు ఉపయోగపడే విదంగా ఉండాలన్నారు. ఆర్టీసీ అదికారులు సైతం ప్రజలకు సహకరించాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తానని తెలియచేశారు. భవిష్యత్తులో ఆర్టీసీకి ఎటువంటి సహాయ సహకారం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలతో మాట్లాడి నిధులు తీసుకొస్తానన్నారు. అనంతరం నగరంలో మహిళా మణులకు ఉచిత టికెట్ అందచేసి, తాను సైతం టికెట్ తీసుకోని నగరంలో బస్ లో కొద్దీ సేపు పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానీ రెడ్డి, డిపో మేనేజర్ సాయ్యన్న, ఆర్టీసీ అధికారులు, పార్టీ నాయకులు స్రవంతి రెడ్డి, ఎర్రం సుధీర్ కుమార్, మాస్టర్ శంకర్ పాల్గొన్నారు.

# విజయోత్సవ కార్యక్రమానికి హాజరైన బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మోతినగర్ లో తెలంగాణ విజయోత్సవ కార్యక్రమానికి హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ నేత్రత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మోతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన విజయవోత్సవ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరై కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరణ చేసి పీజేఆర్, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితంగా ప్రయాణం సందర్భంగా సోనియాగాంధీ ఫోటోకు పాలాభిషేకం చేయడం జరిగింది. బండి రమేష్ కేక్ కట్ చేసి వారు మాట్లాడుతూ తెలంగాణ లో యువ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలని అమల్లోకి తీసుకుని వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ బాబా, రేష్మ, రాజశేఖర్ రెడ్డి, భాక్రి, రహీం, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# జెఎన్‌టియూ యూనివర్సిటీలో 16న మెగా జాబ్ మేళా




**జాబ్ మేళా లో పాల్గొనే వారు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదు రిజిస్ట్రేషన్ ఫ్రీ ...కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి ,**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జెఎన్ టి యూ సాంకేతిక విశ్వ విద్యాలయం లో డిసెంబర్ నెల 16వ తేదీన మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నారు. జాబ్ మేళా గోడ పత్రిక ను యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ వారి ఛాంబర్ లో నేడు ఆవిష్కరించారు. గోడ పత్రిక ఆవిష్కరణ లో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి , రిజిస్టర్ డాక్టర్ మంజూరుహుసేన్, రెక్టర్ డాక్టర్ . ఏ.గోవర్ధన్, యూనివర్సిటీ ఇండస్ట్రియల్ ఇంటరెక్షన్ సెల్ డైరెక్టర్ తార కళ్యాణి, డిప్యూటీ డ్కెరెక్టర్ డాక్టర్ . జె. సురేష్ కుమార్ , కంపెనీ సీఈఓ లు ఆయా కంపెనీ ల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. జాబ్ మేళా ను నైపుణ్య హ్యూమన్ డెవల్ప్ మెంట్ సొసైటీ మరియు సేవ ఇంటర్ నేషనల్ వారు సంయుక్తగా నిర్వహించ నున్నారు. దాదాపు 100 కంపెనీ ల వారు జాబ్ మేళా లో పాల్గొనే వారికీ నియామకం చేపట్టనున్నారు. గోడ పత్రి కను ఆవిష్కరణ చేస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువు లు పూర్తి చేసుకున్న తర్వాత, వారి వారి అర్హత కు తగ్గ ఉద్యోగం కోసం అనేక కంపెనీల చుట్టూ తిరగడం సాధారణ విషయం. కానీ, ఇక్కడ సుబద్ర నైపుణ్య ఫౌండర్ , జె ఎన్ టి యూ వేదిక గా అనేక మంచి మంచి కంపెనీ ల వారిని ఆహ్వానం చేసి ఆయా కంపెనీ లకు అవసరం ఉన్న సాకేతిక, ఆఫీస్ వర్క్ లేదా ఇతర అవసరం కోసం వారే ముందుకు వచ్చి నియామాకాలు చేయడం నిరుద్యోగ యువత తకు మంచిఅవకాశం ఇస్తున్నారు. జె ఎన్ టి యూ యూనివర్సిటీ క్యాంపస్ విద్యార్థులు, బయట చదువు కున్న వారు, ఇతర అనేక కాలేజీ లో చదువు కున్న వారు జాబ్ మేళా లో పాలొగొని వారి వారి అర్హతలకు తగ్గఉద్యోగం పొందవచ్చు అన్నారు. నిరుద్యోగ యువత 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులు అలాగే బీటెక్, ఎంటెక్, బీఫామ్, ఎమ్ ఫామ్ వారు ఐటీ కోర్, బ్యాంకు,అన్ని రంగాల్లో ఉన్న వారు పాల్గొనవచ్చు. జాబ్ మేళా ఈ నెల 16 డిసెంబర్ న జె ఎన్ టి యూనివర్సిటలో నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేసారు..

## రేవంత్‌తోనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన

**యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీధర్ రెడ్డి**

**రేవంత్ ముఖ్యమంత్రి తో మొక్కు తీర్చుకున్న యువనాయకుడు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణలో కెసిఆర్ అవినీతి కుటుంబ పాలన అంతమైందని ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కావాలని మొక్కుకు చెల్లించుకున్నారు ఆదివారం తన స్వగ్రామమైన భూంపల్లి ఎల్లమ్మ ఆలయంలో 100 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గడీల దొరల పాలనకు బిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలోని మహిళా సోదరీమణులందరికీ ఉచిత బస్సు ప్రయాణం వయోభేదం లేకుండా పది లక్షల రూపాయల బీమా పథకాన్ని సోనియమ్మ జన్మదిన సందర్భంగా అమల్లోకి తీసుకురావడంతో ఇచ్చిన మాటకు కట్టుబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజల్లో విశ్వాసం వచ్చిందన్నారు. దశాబ్దాల పాటు ప్రజల కోసం పనిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ సమావేశాలు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.

TIMES OF VARTHA (11-12-23)f_times of varha main (13-2).qxd 12/11/2023 5:29 AM Page 6



## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని సత్కరించిన ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ఎమ్మెల్యేగా విజయభేరి మోగించి గెలుపొందిన మల్ రెడ్డి రంగారెడ్డిని అబ్దుల్లా పూర్మెట్ మండల ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్ దంపతులు అబ్దుల్లా పూర్మెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి తొర్రూరు క్యాంపు కార్యాలయంలో కలసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుర్ర రేఖ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకు వస్తామన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్ర హీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తారని వారు ఆశాభవం వ్యక్తం చేశారు.

## అంజనాద్రిలో శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయాన్ని ప్రారంభించిన సిపిఐ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ12వ వార్డు అంజనాద్రి లో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఇబ్ర హీంపట్నం నియోజకవర్గం సిపిఐ పార్టీ కన్వీనర్ ముత్యాల యాదిరెడ్డిలు ఆదివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏ ఐ టీ యూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, అంజనాద్రి కాలనీ అసో సియేషన్ నాయకులు సత్యం రాజ్, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆరోగ్యశ్రీ పథకాలను ప్రారంభించిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా ప్రకటించిన మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణించే మహాలక్ష్మి పథకాన్ని, నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పరిమితిని పది లక్షలకు పెంచిన సందర్భంగా బి.ఎన్. రెడ్డి డివిజన్ నగర్ పరిధిలో ఎన్జీవోస్ కాలనీ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రంగా రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి,లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, హాస్పిటల్ సూపరిండెంట్ తో కలసి ఆదివారం ప్రారంభించారు.

## యాదాద్రిలో కిక్కిరిసిన భక్తులు.. రికార్డు స్థాయిలో ఆదాయం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జిల్లాలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. స్వామి వారిని 70 వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. దీంతో ఒక్కరోజే రూ. కోటి 9లక్షల ఆదాయం సమకూరిందని తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ. 5,20,800, కైంకర్యాల ద్వారా రూ. 2,500, సుప్రభాతం ద్వారా రూ. 23,700, బ్రేక్ దర్శనం వల్ల రూ. 10,85,400, వ్రతాల ద్వారా రూ. 12,46,400 ఆదాయం వచ్చిందని వెల్లడించారు. వాహన పూజల ద్వారా రూ. 24,400, వీఐపీ(%ఎ×గ్రా%) దర్శనం ద్వారా రూ. 23,85,000, ప్రచారశాఖ ద్వారా రూ.1,31,679, పాతగుట్టలో పూజల ద్వారా రూ. 3,29,200, కొండపైకి వాహన ప్రవేశాల ద్వారా రూ. 8 లక్షలు వచ్చిందని వివరించారు. యాదఋషి నిలయం ద్వారా



రూ. 3,73,792, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ. 2,91,096, శివాలయం ద్వారా రూ. 16,500, పుష్కరిణీ ద్వారా రూ. 4,200, ప్రసాదవిక్రయం ద్వారా రూ. 34,31,490 వచ్చిందని వివరించారు. శాశ్వత పూజలు ద్వారా రూ. 42,500, కల్యాణ కట్ట ద్వారా రూ. 1,91,900 , అన్నదానం ద్వారా రూ. 28,611, గది విరాళం ద్వారా రూ.11,700 ఆదాయం ఆలయానికి సమకూరిందని వివరించారు.

# తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



.తెలంగాణ రైతు సంఘం డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

ఇటీవల తెలంగాణా రాష్ట్రంలో తుఫాన్ దాటికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,గత ప్రభుత్వం వలే రైతులను నిర్లక్ష్యం చేయొద్దని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధరప్ప డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం బోధన్ పట్టణంలో పిఆర్టియు భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం గంగా ధరప్ప అధ్యక్షతన జరిగింది. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధరప్ప, ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకటేష్ లు మాట్లా డుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల తుఫాను వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అంతా నీటి పాలైందని, తుఫాను తాకిడికి వడ్లన్నీ తడిసి రంగు మారి మొలకలు అన్నారు. తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా రైస్ మిల్ యజ మానులకు ఆదేశాలు ఇవ్వాలని, రైతుల ఖాతాలో డబ్బులు జమయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. గత ప్రభుత్వం యాసంగి వానకాలం పంటలు అకాల వర్షాలకు నష్ట పోయినా రైతు లందరికీ ఎకరానికి పదివేల చొప్పున ఇస్తామని చెప్పి రైతులకు ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు ఏర్పడిన ప్రభు త్వానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియ జేస్తూ రైతుల సమస్యలను వెంటనే పరి ష్కారం చేయాలని, ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఎరువులు అందు బాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టి కల్తీ విత్తనాలు లేకుండా చూడాలని అన్నారు. తూకం కాని వడ్లను వెంటనే తూకం వేసి రైస్ మిల్ కు తర లించాలని రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు టిభూమన్న, దేవేందర్ సింగ్ జిల్లా కోశాధికారి లక్ష్మణ్, సభ్యులు నాగలక్ష్మి గణపతి, విజయ,పద్మ, ముత్తన్న సుశీల సుశీల వీరమని తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లోనే 2 గ్యారెంటీలు అమలు చేసి చూపించాం





మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో అధికారులకు వచ్చిన రెండు రోజుల్లోనే 2 గ్యారెంటీలు అమలు చేసి చూపించామన్నారు. ఖమ్మం పాత బస్టాండ్లో మహాలక్ష్మి పథకం లో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ బస్సును రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించారు. పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తామని ఇచ్చిన మాటను విశ్వసించి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసమే సంపద సృష్టిస్తామని, రాష్ట్ర వనరులు రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తామని ఆయన తెలిపారు. సంపద సృష్టిచి, ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పినట్టుగా తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్న దానికి మీరే సాక్ష్యమని ఆయన అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు కంకణ భద్ధులమై పనిచేస్తామన్నారు. కొలువులు, ఇండ్లు, నీటి పారుదల, ఇంటి స్థలాలు, పోడు భూముల సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సిన దుస్థితి ఇక ఉండదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న 6 గ్యారంటీల్లో రెండు గ్యారంటీలను రెండు రోజుల్లోనే అమలు చేశామని, మిగతా గ్యారంటీలు త్వరలోనే కార్యరూపం దాల్చుతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, 6 గ్యారంటీల ద్వారా ప్రజలకు ఇచ్చిన భరోసాలో రెండు రోజుల్లోనే 2 గ్యారంటీలను అమలు చేశామన్నారు. శనివారం నుండి ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామనన్నారు. నిరుపేదల ఆరోగ్య రక్షణకు, రూ. 5 లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీ ని రూ. 10 లక్షలకు పెంచుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, టీఎస్ ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, డిఆర్డీవో విద్యాచందన, డిడబ్ల్యుఓ సుమ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే కుంభంలను సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు,సినిమా ఆటోగ్రఫీ మంత్రిగా హైదరాబాదులోని నూతన సచివాలయంలో ప్రమాణస్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్లు కలిసి ఆదివారం ఘనంగా సన్మానించారు. అమ్మ సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అఖండ విజయం కాంగ్రెస్ పార్టీ సాధించిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారిద్యంలో ఏర్పడ్డ నూతన మంత్రి వర్గంలో ఉమ్మడి నల్గొండకు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్డు భవనాలు మరియు సినిమా ఆటోగ్రఫీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఈ ప్రాంతానికి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న నూతన ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చెప్పడం జరుగుతుందని, అదేవిధంగా అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం చెడిపోయిన రోడ్లకు మరమ్మతులు చేపటం చోటు చేసుకుంటుందని వారు ఆశాభావం వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగనున్నదని అందుకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి కూడా కృషి చేస్తారని వారు అషాభావం వ్యక్తపరిచారు.

## నూతన మంత్రులకు చాంబర్ల కేటాయింపు

సచివాలంలో కొలువుదీరనున్న మంత్రులు

ఇప్పటికే కోమటిరెడ్డి పదవీ బాధ్యతలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో నూతన ప్రభుత్వ కొలువుదీరడంతో కొత్త మంత్రులకు డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయంలో పలు అంతస్తుల్లో చాంబర్లు కేటాయించారు. ఇప్పటికే రోడ్ల, భవనాల శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. మిగతా 10మంది మంత్రులకు చాంబర్లు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రకటించింది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు రెండో అంతస్తుల్లో రూమ్ నెం 10, 11,12, నల్లమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి నాలుగో అంతస్తు రూమ్ నెం 27,28,29, దామోదర్ రాజనర్సింహ్మకు రెండో అంతస్తుల్లో రూమ్ నెం. 13,14,15, డి. శ్రీధర్‌బాబు మూడో అంతస్థు రూమ్ నెం 10,11,12, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెం 10,11,12, పొన్నం ప్రభాకర్ ఐదో అంతస్తు రూమ్ నెం 27,28,29, కొండా సురేఖ నాలుగో అంతస్తు రూమ్ నెం. 10,11,12, దససూరి అనసూర్య సీతక్క మొదటి అంతస్తు రూమ్ 27,28,29, తుమ్మల నాగేశ్వర్‌రావు మూడో అంతస్తు రూమ్ నెం 27,28,29, జూపల్లి కృష్ణారావు నాలుగో అంతస్తు రూమ్ 13,14,15 కేటాయించారు. వీరంతా రెండుమూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

## సిఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిజెఎస్ అధినేత ప్రొ. కోదండరాం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఆదివారం ఉదయం టిజెఎస్ అధినేత ప్రొ. కోదండరాం, రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. కోదండరాంతో పాటు టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొ. పిఎల్వీ విశ్వేశ్వర రావు, అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేశ్, యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా తదితరులు ఉన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
11-12-2023



# సీఎం క్యాంప్ ఆఫీస్‌గా ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ!

(మొదటి పేజీ తరువాయి)..

కలెక్టర్, వివిధ విభాగాల ఫ్యాకల్టీ సభ్యులు ఉన్నారు. ప్రగతిభవన్ రాచరికానికి చిహ్నంగా ఉ ందంటూ గతంలో విమర్శలు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంగా ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనాన్ని వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే ఆయన ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనాన్ని సందర్శించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడంతో ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టిన రేవంత్.. తన క్యాంపు కార్యాలయంగా మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌ను వినియోగించడానికి ఇష్టపడటం లేదని తెలిసింది. అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా జూబ్లీహిల్స్‌లోని సొంత ఇంట్లోనే రేవంత్ నివాసముంటున్నారు. రాచరికానికి చిహ్నంగా ప్రగతి భవన్ ఉందంటూ గతంలో విమర్శించిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక దాని పేరును మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌గా మార్చారు. ఈ నేపథ్యంలో సీఎం క్యాంపు కార్యాలయం కోసం ప్రత్యామ్నాయ భవనాన్ని అన్వేషిస్తున్నట్లు తెలిసింది. సువిశాల స్థలంలో ఉన్న ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనంలో నివాసం ఉండేందుకు సకల సదుపాయాలు ఉండటం, భద్రతాపరంగా అనుకూలంగా ఉండటం, పెద్ద సంఖ్యలో వాహనాల పార్కింగ్ కోసం స్థలం ఉ ండటంతో అధికారులు దీని పేరునే ముఖ్యమంత్రికి సూచించినట్లు సమాచారం. ఒకవేళ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీని సీఎం క్యాంపు కార్యాలయంగా వినియోగిస్తే అక్కడ నిర్వహిస్తున్న శిక్షణ సంస్థను ప్రజాభవన్‌కు తరలించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రభుత్వం దీనిపై త్వరలో ఓ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

# కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)..

జరిగిన తీరును కేసీఆర్ రేవంత్‌రెడ్డికి వివరించారు. త్వరగా కోలుకోవాలని రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సీఎం కేసీఆర్ ను పరామర్శించేందుకు వెళ్లారు. అయితే ఆయన విశ్రాంతి తీసుకుం టున్నారని చెప్పడంతో మాజీ మంత్రులు టీ హరీశ్‌రావు, కేటీఆర్‌తో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. తన నియోజకవర్గ కార్యకర్త ఒకరు అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారనీ, ఆయన్ని పరామర్శించేందుకు వచ్చి, అలాగే మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా పలకరించాలని వచ్చినట్టు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రి ఆవరణలోనే మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ త్వరగా కోలుకొని, అసెంబ్లీకి వచ్చి, ప్రజాసమస్యలపై మాట్లాడాలని ఆకాంక్షించారు. వైద్యులతో మాట్లాడినప్పుడు ఆయన త్వరగా కోలుకుంటున్నారని చెప్పారనీ, ఆయన ఆరోగ్యంపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించామన్నారు. మంచి ప్రభుత్వ పాలన అందించడానికి ఆయన సూచనల అవసరం ఉందని అన్నారు.

## ఎమ్సీహెచ్చార్డీ సందర్శించిన సీఎం

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎమ్సీహెచ్చార్డీ)ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సందర్శించారు. ఆదివారంనాడాయన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి డి అనసూయ సీతక్క, మాజీ మంత్రి షబ్బీర్ అలీతో కలిసి అక్కడికి వెళ్లి, సంస్థ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్ సీఎంకు ఆహ్వానం పలికారు. అక్కడి ఫ్యాకల్టీతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగులకు ఇస్తున్న శిక్షణపై చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరేందుకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేలా శిక్షణలో మార్పులు చేయాలని సూచించారు. అనంతరం అక్కడి సోలార్ పవర్ వాహనంలో వివిధ బ్లాకుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాల గురించి డాక్టర్ శశాంక్ గోయల్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్ బెన్హర్ మహేష్‌దత్, సీజీజీ డీజీ రాజేంద్ర నిమ్జీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టికల్ 370 రద్దుపై నేడే తీర్పు

(మొదటి పేజీ తరువాయి)..

రాజ్యాంగ చెల్లుబాటు విషయంపై సుప్రీంకోర్టు తీర్పు కూలంకుష విచారణ తరువాత వెలువడుతుంది. దీనిని మన్నించాలని బిజెపి తెలిపింది. ఆర్టికల్ రద్దు బిజెపి ప్రధాన అ జెండాగా నిలిచింది. ఎన్నికల మేనిఫెస్టోలలో దీనిని ప్రస్తావిస్తూ వస్తున్నారు.తీర్పు తరువాతి పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే ప్రతిపక్షాల వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క నెత్తుటి బొట్టు చిందరాదని అధికారులకు సూచించారు.

## చట్టాన్ని గౌరవిస్తాం.. న్యాయానికి పోరాడుతాం : ఒమర్

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తమ పార్టీ శాం తి భద్రతల విఘ్నాని కి పాల్పడేది లేదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత, మాజీ సిఎం ఒమర్ అ బ్దుల్లా తెలిపారు. తమకు ప్రతికూలంగా తీర్పు వచ్చి నా దీనిపై తాము ప్రతిచర్య కు దిగేది లేదని, చట్టప్రకారం ముందుకు వెళ్లుతామని చెప్పారు. మాజీ సిఎం అయిన పిడిపి అధినేత్రి మె హబూబా ముఫ్తీ స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య అక్రమం అని సుప్రీంకోర్టు తన తీర్పుతో స్పష్టం చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. మరో మాజీ సి ఎం గులాం నబీ ఆజాద్ మాట్లాడుతూ ప్రజల పక్షాన, వారి అభిప్రాయాలకు అనుగుణంగానే తీర్పు వెలువడుతుందని నమ్ముతున్నట్లు స్పందించారు. తీర్పు నేపథ్యం లో కట్టుదిట్టమైన రీతిలో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. సామాజిక మాధ్యమాల తీరు తెన్నులను గమనిస్తున్నట్లు, సునిశిత ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. లోయలో పూర్తి స్థా యిలో శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు కశ్మీర్ జోన్ ఐజి వికె బిర్ది తెలిపారు. పూర్వాపరాలను విశ్లేషించుకుని తగు విధంగా చర్యలు తీసుకుంటారని వివరించారు. రోజువారి విచారణ ప్రక్రియను సెప్టెంబర్ 5న ముగించిన తరువాత ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఆగస్టు రెండవ తేదీన తీర్పును రిజర్వ్ చేసి ఉంచింది. ఇప్పుడు వెలువరించనుంది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌తో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరిస్తుంది. ఈ బెంచ్‌లో న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్, సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్ , సూర్యకాంత్ సభ్యులుగా ఉన్నారు. 370 ఆర్టికల్ రద్దును సవాలు చేస్తూ తొలి పిటిషన్‌ను న్యాయవాదిఇ ఎంఎల్ శర్మ దాఖలు చేశారు. తరువాత నేషనల్ కాన్ఫరెన్స్ తరఫున కూడా మరో ప్రదాన పిటిషన్ దాఖలు అయింది. మరికొన్ని పిటిషన్లు కూడా విచారణకు స్వీకరించారు.

# పదేండ్లు మీరేం చేశారు?

(మొదటి పేజీ తరువాయి)..

ఆరు హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. సిఎం ప్రారంభించిన మహాలక్ష్మి కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలనుంచి అద్భుతమైన స్పందన వస్తోందని ఆయన తెలిపారు.

## సీఎల్పీ ఆఫీస్‌లు కూల్చి కొత్త భవనాలు నిర్మిస్తాం

హెరిటేజ్ భవనంగా ఉన్న శాసనసభ పాత భవనాన్ని పునర్ వ్యవస్థీకరించి దానిలో శాసనమండలి కార్యకలాపాలను నిర్వహించనున్నట్టు ఆయన వెల్లడించారు. సీఎ ల్పీ కార్యాలయాలు కూల్చి కొత్త భవనాలు నిర్మిస్తామని, నూతన కౌన్సిల్ భవన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారని, పాత భవనం ఆవరణలోనే ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలో కొత్త కౌన్సిల్ భవన నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. అదేవిధం గా ప్రస్తుతం ఉన్న సిఎల్‌పి, ఇతర పార్టీల కార్యాలయాలున్న భవనాన్ని తొలగించి పబ్లిక్ గార్డెన్ నుంచి లలితా కళా తోరణం వరకు సుందరీకరణ చేసి అసెంబ్లీ ప్రాంగణాన్ని ఒక ఉత్తమ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దనున్న ట్టు ఆయన వివరించారు. ఈ విషయంలో మరి కొన్ని రోజుల్లో ముఖ్యమంత్రి, శాసన మండలి చైర్మన్, సంబంధిత అధికారులతో కలసి పరిశీలించనున్నటు చెప్పారు.

# గులాబీ దళంలో బీటలు?

ఉద్యమ ఆశయాలను నెరవేర్చకపోవడంతో గులాబీ బాస్‌కు పరాజయం ఎదురైందా?

రెండున్నర దశాబ్దాల ఉద్యమ నేత టిఆర్‌ఎస్‌లో అసమ్మతి రాగాలా ?

సుదీర్ఘకాలంగా కెసిఆర్ కుటుంబంలో మూడు కుర్చీల ఆట దిగ్భ్రాంతిని కలిగించిందా..

కెసిఆర్‌కు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో చోటు చేసుకున్న ప్రమాదం వెనుక అంతఃపుర రహస్యం ఏమిటి?



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రెండు దశాబ్దాల పైబడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపిన గులాబీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాలు ఆయన కుటుంబ సభ్యులలో అశాంతికి దారితీసి ఆధిపత్య పోరుకు సిద్ధం చేస్తుందా అన్న అనుమా నాలను తెలంగాణ ప్రజలు వ్యక్త పరుస్తు న్నారు. అయితే 20 దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉ ద్యమాలు నిర్వహించిన కేసీఆర్, టిఆర్ఎస్ అనంతరం బిఆర్ఎస్‌గా మారిన పార్టీ అధ్యక్షులుగా 22 సంవత్సరాల ఏడు నెలలుగా తన అతిపత్యాన్ని, ప్రత్యేకతను చాటుకున్న నాయ కుడు కేసీఆర్ అని ఆ పార్టీ ముఖ్య నేతలు తెలుపుతున్నారు. అయితే మూడోసారి ముచ్చటగా అధికారంలో వస్తామన్న బిఆర్ఎస్ పార్టీ ఆశయాలపై తెలంగాణ ప్రజలు నీళ్ళు చల్లడం తో ఆ పార్టీ కుటుంబ సభ్యులలో దాగివున్న అధికార వాంఛ చాప కింద నీరులా



వెలుగు చూడటంతో కెసిఆర్‌కు మన్న రాత్రి ప్రమాదం చోటు చేసుకున్నదని అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. 70వ దశకంలోనే కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులుగా, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి చేరిన విషయం తెలిసిందే. 1985లో 1989లో 1994లో 1999లో 2001లో వరుస విజయాలతో తన రాజకీయ జీవితాన్ని గడుపుతున్న దశలో 2001 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమానికి శ్రీకారం చుట్టిన మహా నాయకుడు కేసీఆర్. తెలంగాణ రాష్ట్రాన్ని రెండుసార్లు ముఖ్యమంత్రిగా అధిరోహిం చిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం

అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన మహా నాయకుడిగా కెసిఆర్ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న సంగతి తెలిసింది. కాగా 17 ఫిబ్రవరి 1954లో కేసీఆర్ జన్మించగా 1972లో తానేరు హరీష్ రావు, 1976లో కుమారుడు కేటీఆర్1978 లో కెసిఆర్ కుమార్తె కవిత జన్మించారు. వీరితోపాటు 2001లో చోటు చేసుకున్న తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎందరో ప్రొఫెసర్లు విద్యావేత్తలు పేద రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్న విషయం తెలిసిందే. ఎప్పుడైతే తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలకు అనుకూలంగా గళ్ళ మేత్తిన వారందరితో కేసీఆర్ నిర్వహిచిన ఉద్యమంలో హరీష్‌రావు ఎమ్మెల్యేగా ఎన్నికై టిఆర్ఎస్‌లో కీలక సభ్యుడిగా, అంతర్గత పార్టీ వ్యూహకర్తగా, ఏక్కడ ఏ సమస్య తలెత్తిన పరిష్కరించేందుకు ట్రబుల్ షూటర్ నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా అతను ప్రతి నాయకులతో సన్నిహిత సంబంధాలను, ప్రభుత్వం లో ప్రధాన భాగస్వామి అయిన హరీష్‌రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ గోట్టం బావులపై ఆధారపడి జీవిస్తున్న తెలంగాణ రైతాంగానికి ఆదుకునేందుకు, భూగర్భ జలాలను అభివృద్ధి పరిచేందుకు ఆయన రాష్ట్రంలోని చెరువుల పునరుద్ధరణ, కాకతీయ మిషన్ తదితర కార్యక్రమాలపై దృష్టి సారించి పేరు ప్రఖ్యాతలు పొందారు.

ఈ విధంగా కేసీఆర్ తనయుడు కేటీఆర్ అన్ని భాషలలో ప్రావీణ్యం సాధించిన వ్యక్తి.1996-1998 లలో బయాలజీలో విద్యాభ్యసించి అనంతరం అమెరికా సిటీ యూనివర్సిటీ న్యూ యార్క్‌లో ఉద్యోగం చేస్తూ తెలంగాణ సాధన కోసం జరుగుతున్న ఉ ద్యమంలో 2004 లో క్రియాశీల పాత్ర నిర్వహిం చారు.. ఎంపీగా నాలుగు సార్లు వరుసగ ఎమ్మెల్యేగా విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసి కేంద్ర ప్రభుత్వ, అంతర్జాతీయ సంస్థలతో ఆవార్డు లు పొందిన ఘనత కేటీఆర్ కు దక్కింది. అదేవిధంగా కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత 1978లో జన్మించిన ఆమె ఉన్నత విద్య అభ్యసించిన అనంతరం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు, సమయంలో తెలంగాణ జాగృతి సంస్థను ఏర్పాటు చేసి ప్రపంచ నలుమూలల బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించి ఉద్యమంలో కీలకపాత్ర నిర్వహించారు. రెండు సార్లు ఎమ్మెల్సీగా పదవి బాధ్యతలు నిర్వహించిన ఘనత ఆమెకు దక్కింది. రెండవ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ కోదండరాం, అనేకమంది ప్రొఫెసర్లు విద్యావేత్తలు విద్యార్థి సంఘాలు చేపట్టిన ఉద్యమం తెలంగాణ వ్యాప్తంగా వ్యాపించింది. తెలంగాణ రాష్ట్రానికి అప్పట్లో కేంద్రం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో 2014లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించింది, 2018 లో జరిగిన ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించిన విషయం తెలిసిందే.. ఎప్పుడైతే 15 డిసెంబర్ 2018లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులుగా కేటీఆర్‌ను కెసిఆర్ నియమించడంతో వారి కుటుంబంలో అప్పట్లో అధికార మార్పిడి జరగాలంటూ పట్టుబట్టిన విషయం పాఠాలకు తెలిసిందే. పార్టీలోని నాయ కులందరూ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుల హోదాలో వున్నప్పు టికీ కేటీఆర్‌కు ముఖ్యమంత్రి ఇవ్వాలని కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు ఏర్పడ్డట్లు అప్పట్లో వార్తలు గుప్పు మన విషయం తెలిసింది.

అయితే నాటి నుండి నేటి వరకు పార్టీ మూడు వర్గాలుగా విడిపోయి కొనసాగుతున్న విషయం కూడా పాఠకులకు తెలిసిందే. పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ అటు కేటీఆర్ కు ఇటు హరీష్ రావు మధ్యలో కుమార్తె కవితకు సర్ది చెప్పలేక మౌనం వహిస్తూ పరిపాలన సాగించిన విషయం కూడా రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక వైపు కేటీఆర్ ఇంకోవైపు హరీష్ రావు రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్ఎస్ ప్రభుత్వ విజయాలు ఆకాంక్షిస్తూ ముమ్మరంగా సుడిగాలి బహిరంగ సభలో రోడ్ షోలో, కార్నర్ మీటింగ్లు నిర్వ హించిన విషయం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. ఈ క్రమంలో కేసీఆర్ ముచ్చటగా మూడవసారి విజయం సాధించి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్షను తెలంగాణ రాష్ట్ర ప్రజలు సున్నితంగా పరాజయం పాలు చేసి 39 స్థానాలకు పరిమితం చేశారు. ఈ విషయాన్ని సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కేసీఆర్ తో పాటు అతని కుటుంబ సభ్యులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారన్న వార్తలు కుప్పమన్నాయి. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎర్రబెల్లి ఫామ్ హౌ స్ లో చోటు చేసుకున్న ప్రమాదంపై సోషల్ మీడియాలో అనేక వదంతులు షికార్లు చేస్తున్న విషయం కూడా పాఠకులకు తెలిసిందే. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఓటమిపాలైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రోటోకాల్ ప్రకారం పోలీస్ భద్రత కల్పించక పోవడంతోనే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకున్న యన్న వాస్తవా విషయాలు బయటి ప్రపంచానికి తెలియలేకపోతున్నా యని తెలంగాణ ప్రజానీకం వాపోతోంది. ఎన్నికల ఫలితాలతో గులాబీ బాస్ కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నట్లు పలువురు పలు విధాలుగా వ్యాఖ్య వ్యాఖ్యాని స్తున్నప్పటికీ వాస్తవాలు మాత్రం భగవంతుడికే తెలుసునని టిఆర్ఎస్ అభిమానులు వాపోతున్నారు.

అంతేగాక 22 సంవత్సరాలుగా ఉద్యమాన్ని నడిపించిన కేవిఆర్ ఎన్నో అనుభావాలను ఎదుర్కొన్నాడని ఎన్నికల ఫలితాలకు వెన్ను చూపెట్టే నాయకుడు కే సిఆర్ కాడని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ముఖ్యమంత్రిగా కేసీఆర్ కొనసాగుతున్న రోజుల్లో అతని పాలనలో చోటు చేసుకున్న పాలన వైఫల్యమే అతని ఓటమికి నాంది పలికాయని ప్రజలు భావిస్తున్నారు. ఎర్రబెల్లి ఫార్మ్ హౌస్ లో చోటు చేసుకున్న ప్రమాదం వేను వెంటనే సాదాసీదాగా హైదరాబాద్లోని సోమాజిగూడ యశోద ఆసు పత్రికి అంబులెన్స్ లో రావటం వెనుక పలు అనుమానాలకు తావిస్తున్నది. ఈ సంఘటన ముందు కుటుంబ సభ్యులలో చోటు చేసుకున్న బేదా భిప్రాయాలతో టిఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ప్రారంభం అయ్యాయా? అని అనుమానాలను ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి.

ఇదిలా ఉండగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బాస్ మరింత బడపడాల్సిన పరిస్థితి ఉత్పన్నమవు తున్నాయి. అనాదిగా కాంగ్రెస్ పార్టీలో వెలుగు చూస్తున్న పార్టీ సీనియర్ నాయకుల నుండి పార్టీ బాస్ కు ప్రమాదం పొంచి ఉ న్న విషయం కూడా ప్రజలకు తెలిసింది. పోటా పోటీ మెజార్టీతో ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీలో చోటు చేసుకున్న పరిస్థితులను అను కూలంగా మలుచుకొని కాంగ్రెస్ పార్టీనిమరో ఐదు సంవత్స రాల పాటు కాపాడుకోవాల్సిన పరిస్థితులు అతనిపై ఉన్నది అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది లేవండగా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ ఎంపీ స్థానాలను గెలుచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని శాశ్వతంగా పదిలంగా చేసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే సుదీర్ఘ ఉద్యమ నేపథ్యం కలిగిన టిఆర్ఎస్ పార్టీ బలమైన ప్రతిపక్షంగా ఎదిగితే కాంగ్రెస్ పార్టీ ఎలా ఎదుర్కొంటుందో వేచి చూడాల్సిందే. ఈ క్రమంలో టిఆర్ఎస్ పార్టీలో చోటు చేసుకుంటున్న లుకలుకలను కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో వ్యూహాత్మకంగా వ్యవహరించి తన వైపు మలుచు ఉంటుందా లేదా వేసి చూడాల్సిందే.

# కొత్త సర్కారుపై నిరుద్యోగుల కోటి ఆశలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తో నిరుద్యోగుల్లో నోటిఫికేషన్లపై ఆశలు రేకెత్తుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సందర్భాలలో విద్యార్థులు, యువతతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలపై ప్రకటనలు చేయడంతో పాటు జాబ్ క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరించారు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వంపై ఉద్యోగార్థులు కోటి ఆ శలు పెట్టుకున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తొలి ఏడాది కాలంలోనే రెం డు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది. ఆ మేరకు జా బ్ క్యాలెండర్ విడుదల చేసింది. రాష్ట్రంలో ఖాళీ గా ఉండే గ్రూప్1 ఉద్యోగ నియామకాలను వ చ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీన, గ్రూప్2 ని యామకాలు మొదటి విడత ఏప్రిల్ 1 నాటికి, రెండో దశ డిసెంబర్ 15 నాటికి భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అలాగే గ్రూప్3 నియామకాలు తొలి దశ జూన్ 1 నాటికి, రెండో దశ డిసెంబర్ 1 నాటికి, గ్రూప్4 ఉద్యోగాలు తొలి విడత జూన్ 1, రెండో దశ డిసెంబర్ 1 నా టికి భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ ఉద్యోగాలన్నింటినీ పబ్లిక్ సర్వీస్ కమిషన్, స్పెషల్ డిపార్టుమెంట్ నియామకాల కమిషన్ ద్వారా భర్తీ చేస్తామ ని తెలిపింది. దరఖాస్తుదారులు ఒక్క రూపాయి ఫీజు చెల్లించనవసరం లేదని స్పష్టం చేసింది.

## రెండు సార్లు రద్దయిన గ్రూప్-1 ప్రిలిమ్స్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలి మ్స్ పరీక్ష రెండు సార్లు రద్దయింది. ఉమ్మడి రాష్ట్రంలో చివరిసారి 2011లో గ్రూప్1 ప్రకట న వచ్చింది. దాదాపు 11 ఏళ్ల అనంతరం.. 2022 ఏప్రిల్ 26న ఏకంగా 503 పోస్టులతో తెలంగాణలో తొలి గ్రూప్1 ప్రకటనను టిఎస్‌పిఎస్‌సి విడుదల చేసింది. ఈ ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా 3,80,202 మంది దరఖాస్తు చేశారు. అదే ఏడాది అక్టోబరు 16న ప్రిలిమ్స్ నిర్వహించగా 2,85,916 మంది హాజరయ్యారు. ఈ ఏడాది జనవరిలో 1:50 నిష్పత్తిలో 25 వేల మందిని మెయిన్స్‌కు ఎంపిక చేసింది. జూన్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూల్ కూడా వెలువరించింది. అనూహ్యంగా ప్రిలిమ్స్ ప్రశ్నపత్రాల లీకేజీ కుంభకోణం వెలుగుచూడటంతో కమిషన్ ఆ పరీక్షను రద్దు చేసింది. తిరిగి ఈ ఏడాది జూన్ 11న ప్రిలిమ్స్ నిర్వహించగా 2,33,506 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీ ని విడుదల చేయడంతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లనూ టిఎస్‌పిఎస్‌సి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. అయితే పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని, హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లు ఇచ్చారని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పరీక్షను రద్దు చేయాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబరు 16న నిర్వహించిన పద్ధతిలోనే జూన్ 11న పరీక్ష జరపకపోవడం అనుమానాలకు తావిస్తోందని పిటిషనర్లు వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని తీర్పు వెల్లడించింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానం టిఎస్‌పిఎస్‌సిని ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమైంది. హైకోర్టు గ్రూప్-1 పరీక్ష రెండో సారి రద్దు కావడంతో కొత్త ప్రభుత్వం మళ్లీ పరీక్ష నిర్వహిస్తుందా..? లేక ఈ నోటిఫికేషన్‌తో సంబంధం లేకుండా కొత్త నోటిఫికేషన్ విడుదల చేస్తుందా..? అని అభ్యర్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## త్వరలో గ్రూప్-2పై స్పష్టత

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో వాయిదా పడిన గ్రూప్ 2 పరీక్షలు జరుగుతాయా..? లేదా..? అని అభ్యర్థులు ఉత్కంఠతో ఎరుదుచూస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066